తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

22న రాష్ట్ర గవర్నర్ రాక

తిరుపతి కలెక్టరేట్, జులై 20, ప్రభాతవార్త
ఈ నెల 22న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ 12వ స్నాతకోత్సవం కులపతి హోదాలో పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. ఈ నెల 22న ఉదయం 9.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ అతిథి గృహం చేరుకుంటారు. ఉ.10.55 గంటలకు శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ 12వ స్నాతకోత్సవంలో పాల్గొని మధ్యాహ్నం 2.00 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని తిరుగుప్రయాణం కానున్నారని కలెక్టర్ తెలిపారు.

తాళపత్రాల స్కానింగ్ మూడునెలల్లో పూర్తిచేయాలి
-టిటిడి ఇఒ ధర్మారెడ్డి

తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:

భావితరాల వారికి తాళపత్రాలను భద్రపరిచడంలో ఇప్పటికే మొదలైన డిజిటైజ్ తోబాటు మూడు నెలల్లో పూర్తిగా స్కానింగ్ చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచించారు. గురువారం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, మ్యాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, వేదవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్యరాధేశ్యామ్‌తో కలసి ఇఒ ధర్మారెడ్డి తాళపత్రాల స్కానింగ్‌పై సమీక్షించారు.

హత్యకు గురైన రవి

దగ్ధమైన ఇల్లు

భూ తగాదా వ్యవహారంలో
వ్యక్తి దారుణహత్య
ఆగ్రహంతో ఇళ్లకు నిప్పంటించిన బంధువులు.. గ్రామస్తులు .. మొద్దులవంకలో సంఘటన !!

కుప్పం(రామకుప్పం), జూలై 20 ప్రభాతవార్త
పక్క పక్కనే పొలాలు కలిగిన ఇద్దరు వ్యక్తుల మధ్య నెలకొన్న భూ తగాదా నేపథ్యంలో తలెత్తిన ఘర్షణలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. దీంతో ఆగ్రహించిన బంధువులు, గ్రామస్తులు హత్యకు కారకులైన వారి ఇళ్లపై పెట్రోల్ పోసి నిప్పంటించి దగ్ధం చేసేందుకు యత్నించిన సంఘటన రామకుప్పం మండలం మణీంద్రం పంచాయతీ మొద్దులవంక గ్రామంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. మొద్దులవంక గ్రామ సమీపంలో ఉన్న పొలం వద్ద మిలటరీ గోపాలరెడ్డి కుమారుడు జగ్గప్ప (55) ఇంటిని నిర్మించుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. అలాగే ఆవులకుప్పంకు చెందిన రవి (55) సైతం జగ్గప్ప పొలంకు సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలం వద్ద ఇల్లు నిర్మించుకుని వ్యవసాయ పనులు చేసుకునేవాడు. వీరి పొలాల మధ్య దారి సమస్య ఏర్పడిందని తెలిపారు. తరచూ ఘర్షణలు పడేవారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం వ్యవసాయ పొలం దున్నేందుకు వచ్చిన ట్రాక్టర్ విషయంగా రవి, జగ్గప్పల మధ్య వాగ్వివాదం మొదలైందన్నారు. ఈ నేపథ్యంలో జగ్గప్ప కుటుంబీకులు మంజునాథ్‌రెడ్డి, కౌసల్య, సాలమ్మ తదితరులు అక్కడకు చేరుకుని రవి వర్గీయులతో గొడవపడ్డారని తెలిపారు. ఒకరిపై ఒకరు రాళ్లదాడులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో జగ్గప్ప వర్గీయులు రవి తలపై గడ్డపారతో బలంగా మోదడంతో రవి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడని తెలిపారు. దీంతో ఆగ్రహించిన రవి కుటుంబీకులు, ఆవులకుప్పం గ్రామస్తులు జగ్గప్పకు చెందిన ఇళ్లపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు అదుపు చేశారు. పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, రూరల్ సిఐ రియాజ్ అహ్మద్, ఎస్సై కృష్ణయ్య సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామాకు తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకును ఢీకొన్న అంబులెన్స్
ఇద్దరు మృతి

మహబూబ్బాషా, నరేష్ (ఫైల్ ఫోటోలు)

తిరుపతి క్రైం, జులై 20, ప్రభాతవార్త
తిరుపతి రూరల్ మండలమైన రామపురం నుంచి బుధవారం రాత్రి ఇంటికి వెళ్తున్న నెహ్రూ నగర్‌కు చెందిన మహబూబ్బాషా (37), నరేష్ (35) ఇద్దరు యువకులు వెళ్తున్న బైక్ ను తమిళనాడు రాష్ట్రం తిరుపూర్ నుంచి ఒరిస్సాకు డెడ్ బాడీతో వెళ్తున్న ఆంబులెన్స్ ఢీకొనడంతో మహబూబ్బాషా అక్కడికక్కడే మృతి చెందగా, హాస్పిటల్లో చికిత్స పొందుతూ తిరుపతి కొత్త వీధికి చెందిన నరేష్ మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరిలో ఒకరు తిరుపతికి చెందిన నరేష్‌గా పోలీసులు గుర్తించారు. తిరుపతి రూరల్ ఎస్ఐ వినోద్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళా సంక్షేమానికి
సిఎం జగన్ పెద్దపీట
- రాష్ట్ర మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

.పల్లెబాట బహిరంగ సహలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

శాంతిపురం, జూలై 20 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని 121పెద్దూరు, కెనమాకులపల్లిలో గ్రామ సచివాలయాలు, ఆర్‌బికె భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గత ఎన్నికల తేది నాటికి మహిళలు పొందిన రుణాలు 27వేల కోట్లను ఇప్పటికే మూడు విడతలు చెల్లించామని త్వరలోనే మరో విడత చెల్లిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని 2300జబ్బులను ఆరోగ్యశ్రీలో చేర్చి మన రాష్ట్రంలోని ఆస్పత్రుల్లోనే కాక బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో ఉన్న కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం చేయిస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు, పనిముట్లు రాయితీతో అందించడం జరుగుతోందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలకు 3వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేశామన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రతి యాభై కుటుంబాలకు ఓ వాలంటీర్‌ను నియమించామన్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం చదువులు, విదేశీ విద్యా దీవెన ద్వారా విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడరాదని అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన 13 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. కాగా 121 పెద్దూరు - కెజిఎఫ్‌కు ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. శాంతిపురంలో రాళ్ల గంగమ్మ ఆలయానికి మరో ఐదు సెంట్ల స్థలం కేటాయించాలని సర్పంచ్ ఎవి జయరాం మంత్రికి వినతిపత్రం అందించారు. శాంతిపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మించాలని కోరారు. సమావేశంలో జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, ఎమ్మెల్యే వెంకటేగౌడ, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జడ్పీవైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి, కుప్పం మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్, రెస్కో చైర్మన్ సెంధిల్‌కుమార్, ఎఎంసి చైర్మన్ విద్యాసాగర్, జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, కన్వీనర్ దండపాణి, ఎవిజయరాం, వినోద్‌కుమార్, జగదీష్, భాస్కర్, నిసార్, మురళి, పెద్దన్న పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నను ఆదరించాలి
డిప్యూటీ సీఎం నారాయణస్వామి

కొమరగుంటలో మహిళలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి.

వెదురుకుప్పం, జూలై 20 ప్రభాతవార్త :
సంక్షేమ పథకాలు ప్రజలకు అందలంటే జగనన్నను ఆదరించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొమరగుంట సచివాలయం పరిధిలో గురువారం గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన కొమరగుంటలోని వెంకటేశ్వరస్వామి ఆలయం చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారి ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదాలు పొందారు. అనంతరం స్థానిక ఎంపీటీసీ మునిచంద్రా రెడ్డి ఘజమాల, దుశాలువతో సనాన్మించి స్వాగతం పలికారు. కొరమగుంటలో గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాల ప్రయోజనాలు అందడం పై ప్రజలను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందజేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు అభివృద్ధి ప్రగతి చూసి ఓర్వలేక ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని నమ్మవద్దన్నారు. పూలవారి కండిగలో ఎస్టీ కాలనీలో డిప్యూటీ సీఎం దృష్టికి వారి సమస్యలు తీసురావడం జరిగింది. మహిళలు, వృద్ధులు, యువకులు జగనన్న అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, ఎంపీపీ బండి నాగరాణి హేమసుందర్ రెడ్డి, జడ్పీటిసి చలం పాళ్యం సుకుమార్, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్‌రావు, తహశీల్దార్ లక్ష్మీ నారాయణ, ట్రాన్స్‌కో ఏఇ రామాంజనేయులు, హౌసింగ్ ఏఇ వృధ్వీ, ఏపియం కవిత, ఏపీవో ఇందు, మండల విద్యాశాఖాధికారి దామోదరం, నాయకులు బట్టే సుబ్రమణ్యం, పురుషోత్తం, బొజ్జా రెడ్డి,రాణెమ్మ పలురువు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ పరిధిలోనే
అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు
- మంత్రి రోజా

నగరి, జూలై 20 ప్రభాతవార్త:
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సచివాలయ పరిధిలోనే అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి రోజా అన్నారు. నగరి మున్సిపాలిటీలోని సత్రవాడ, కరకంటాపురం సచివాలయాల పరిధిలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమంటే ప్రజల వద్దకే పరిపాలన వచ్చినప్పుడు ప్రజల కష్టాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి మనిషి కష్టాన్ని దూరం చేసే అవకాశం ఉంటుందని జగన్ మానసా వాచా కర్మణా నమ్మారు కాబట్టే ఈ సచివాలయ వ్యవస్థ, వలంటరీ వ్యవస్థలను తీసుకొచ్చి 50 ఇళ్ళకు ఒక వలంటరీని పెట్టి ఎవరికి ఏ వెల్ఫేర్ స్కీమ్స్ అర్హత ఉందో ఐడెంటిపై చేసిపెన్షన్, రేషన్ ఇచ్చి సచివాలయ పరిధిలో మీకు డైరెక్ట్‌గా అవినీతి లేకుండా చేసిచ్చే కార్యక్రమాలను జగన్ చేస్తున్నారని వివరించారు. చంద్రబాబు చెప్పేవారని, నాకు విజన్ ఉందని, విస్తరాకుల కట్ట ఉందని, నేను సెల్‌ఫోన్ కని పెట్టానని, నేను హైదరాబాద్ కనిపెట్టానని, ఇంకోటి కని పెట్టానని అంటారని కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది కని పెట్టలేదని, ఎందుకంటే ఆయనకు మంచి మనసు లేదన్నారు. నగరి మున్సిపాలిటీ సత్రవాడ-1 సచివాలయ పరిధిలో 337 మందికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, 332 మందికి ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్లు, 13 మందికి జనన మరణ, 5 మందికి కుటుంబ జనన సర్టిఫికెట్లు, 28 మందికి రేషన్ కార్డులు చేర్పులు చేసిసర్టిఫికెట్లు పంపిణీ చేశారు. నగరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, సచివాలయ కన్వీనర్, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ, రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి, జులై 20, ప్రభాతవార్త:
ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరికి వస్తున్న సందర్భంగా ఆయన పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి వైయస్ నేతన్న నేస్తం నగదును చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు ఆయన వెంకటగిరి వస్తున్నారన్నారు. వల్లివేడు కూడలి వద్ద బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ రఘురాం, ఆర్డీవో కిరణ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, చైర్‌పర్సన్ నక్క భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మీ, పంచాయితీరాజ్ అధికారి లక్ష్మీ నారాయణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అభివృద్ధి
ఎమ్మెల్యే భూమన

తిరుపతి కార్పొరేషన్, జులై 20, ప్రభాతవార్త
చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేసారు. తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్, 25వ డివిజన్‌లో సుమారు 32 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో గురువారం కొత్త సిమెంట్ రోడ్లు, కొత్త కాలువలు, త్రాగునీరు బోరును తిరుపతి శాసన సభ్యులు భూమన కరునాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఉప మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్ర నారాయణ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నారని, అందులో భాగంగా గురువారం రోజు 17వ డివిజన్ పాత తిరుచానూరు రోడ్డు నందు గ్రీన్ ప్లాజా అపార్ట్మెంట్ సమీపంలో 22 లక్షల 75 వేల రూపాయిలు వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందని, అలాగే 25వ డివిజన్ కర్నాల వీధి, పల్లి వీధుల్లో 9 లక్షల 93 వేల రూపాయిలు వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు కాలువలు, బోర్ పాయింట్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉప మేయర్ ముద్ర నారాయణ, 12వ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్.కె. బాబు, కార్పొరేటర్లు తాళ్ళూరి రత్నకుమారి, కోటూరు ఆంజనేయులు, నరసింహచారి, నగర పాలక ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, డిఈలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల అనుభవంలో భూములు : ఇతరుల పేరుతో రికార్డులు
లబో దిబో అంటున్న దళితులు: పట్టించుకోని అధికారులు

శ్రీకాళహస్తిరూరల్,జూలై 20 ప్రభాతవార్త
లీడ్(శ్రీకాళహస్తి మండలంలో ఎక్కడ ఖాళీ కనబడితే వేసేయ్ పాగా అన్నట్లు మారింది. ఓ వైపు ఖాళీ స్థలాలను ఆక్రమించుకోవటం మరో వైపు గ్రామాల ఉనికిని దెబ్బతీసే విధంగా మెగా కంపెనీ చెరువుల్లో మట్టిని తొలగించటంతో గ్రామాల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. దశాబ్దాలుగా తమ అనుభవంలోని భూముల రికార్డులే తారు మారు అయ్యాయి. భూములేమో ఒకరి చేతుల్లో రెవెన్యూ రికార్డుల్లో మరొకరి పేరు నమోదు కావటంతో వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం గుంట కిందపల్లి గ్రామంలో ఓ వివాదం వెలుగు చూసింది. దళితులకు సీలింగ్‌లో బొజ్జల కుటుంబం ఇచ్చిన భూమిని స్థానికేతరుల పేరుతో రికార్డులు రూపొందటం గమనించదగ్గ విషయం)

రాత్రికి రాత్రి చదును చేసిన భూములు

శ్రీకాళహస్తిరూరల్,జూలై 20 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి మండలంలో భూ వివాదాలు ముదురుతున్నాయి. ఓ వైపు అధికార పార్టీ మద్దతు దారులు ఎక్కడ ఆవగింజంత భూమి ఖాళీగా ఉంటే ఆక్రమించుకో అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలం గుంటకింద పల్లికి చెందిన మేరుం బత్తెయ్యకు 1975లో ప్రభుత్వం సీలింగ్ యాక్టు అమలు చేయగా అప్పటి మోతుబరులైన మాజీ శాసనసభ్యుడు బొజ్జల గంగసుబ్బరామిరెడ్డి కొంత భూమిని వదలిపెట్టారు.దానిలో సర్వే నెంబర్ 8/3లో మెరుం బత్తెయ్యకు 2.9ఎకరాలు, మరో వ్యక్తి మల్లాం సుబ్బరామయ్యకు 8/1 2.9 ఎకరాల భూములను అందించారు.అప్పటి నుంచి వారి అనుభవంలో ఉంది. ఈ భూములకు సంబంధించి 1996లో మెరుం బత్తెయ్య పేరుతో పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా జారి చేసారు. అప్పటి నుంచి భూములు ఆ కుటుంబం స్వాధీనంలోనే ఉన్నట్లు కుమారుడు మెరుం పరంధామయ్య ఆరోపించారు. ఈ మధ్య కాలంలో తిరుమంజనం వారికండ్రిగకు చెందిన వేతూరు వెంకటేశ్వరాచారి కుటుంబసభ్యుల పేరుతో రెవెన్యూ శాఖ 2007లో పట్టాదారు పాస్ పుస్తకాలను మార్చేసినట్లు వెంకటేశ్వచారి చెబుతున్నారని పరంధామయ్య పలుమార్లు తహశీల్దార్ కార్యాలయంలోనూ, ఆర్‌డిఓకు ఫిర్యాదు చేసారు. మెరుం బత్తెయ్య 2019లో కరోనాకు బలి అయ్యారు.అప్పటి నుంచి తాను రెవెన్యూ కార్యాలయంలోనూ, స్పందన లోనూ, ఇటీవల జగనన్నతో చెబుతాం కార్యక్రమాల్లో ఫిర్యాదు చేస్తూనే ఉన్నామన్నారు.కానీ తమ బాధలను వినటం కానీ పట్టించుకోవటం లేదని వాపోయారు. రెండు రోజులుగా తమకు సంబంధించిన స్థలంగా భావిస్తున్న తమ భూముల్లో వెంటేశ్వచారి వారు అమ్మినట్లు చెబుతున్న అధికార పార్టీకి చెందిన బయటి వ్యక్తులు హంగామా చేస్తున్నారని ఆరోపించారు. తాము కూడా అధికార పార్టీ మద్దతు దారులమే అన్నారు.కానీ తాము దళితులు కాబట్టి తమను గురించి ఎవ్వరూ పట్టించుకోవటం లేదన్నారు. బుధవారం రాత్రికి రాత్రి ఈ భూముల్లో బోర్లు వేసారని, తెల్లారేసరికి మోటార్ బిగించారన్నారు.తాము 100కు ఫోన్ చేస్తే పోలీసులు స్థలానికి వచ్చి జెసిబిలను పంపివేసారన్నారు. కొందరు అదికార పార్టీ వారితో టిఎంవి కండ్రిగ వాసులు తమ భూములను ఆక్రమించుకొనుటకు ప్రయత్నిస్తున్నారని తమకు న్యాయం చేయాలని పరంధామయ్య కోరారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

కుప్పంరూరల్, జూలై 20 ప్రభాతవార్త

ప్రజలు, విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలని పొన్నాంగూరు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో వినియోగదారుల రక్షణ చట్టం 2019 జూలై 20వతేది అమలులో వచ్చిందన్నారు. వస్తువుల తయారీదారులు, అమ్మకం, కొనుగోలు దారులు ఈచట్టం పరిధిలో వస్తారన్నారు. కొన్ని అసత్య ప్రకటనలు చూసి ప్రజలు మోసపోయినపుడు వినియోగదారుల హక్కుల చట్టంను ఆశ్రయించవచ్చని వినియోగదారుల క్లబ్ సమన్వయకర్త డా॥ వేడియం భాస్కర్ వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించండి

సత్యవేడు, జూలై 20,ప్రభాతవార్త:

సత్యవేడు తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం విఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. ఉన్నతాధికారులకు నివేదించి విఆర్ఏల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ డిప్యూటి తహసిల్ధార్‌కు విఆర్ఏలు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ విఆర్ఏలు గొంతెమ్మ కోర్కెలు ఏమి కోరడంలేదని, పోరాడి సాధించుకున్న హక్కుల అమలుకోసం మరలా పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. విఆర్ఏలకు అర్హతను బట్టి పదోన్నతులు, కనీస వేతనం రూ॥26వేలు కల్పించి ఉద్యోగభద్రత ఇవ్వాలన్నారు. విఆర్ఏల సమస్యల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భాధ్యత వహించాలని ఆయన కోరారు.కెవిపిఎస్ నాయకుడు అరుణాచలం, విఆర్ఏలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన గుట్కా వ్యవహారం

-విక్రయదారులపై భాదితుడు ఫిర్యాదు

సత్యవేడు, జూలై 20,ప్రభాతవార్త:

సత్యవేడు మేజర్ పంచాయితీలో గుట్కా విక్రయాల వ్యవహారం పోలీస్‌స్టేషన్‌కు చేరింది. ఓదుకాణ దారుడు రూ॥ 50లకు హాన్స్, గుట్కాలను విక్రయిస్తున్నాడనీ, తాను రెండు హాన్స్ ప్యాకెట్‌లను కొనుగోలు చేశాననీ, అవి భాగులేనందు తిరిగిచ్చేందుకు చూడగా ఆ విక్రయదారుడు దౌర్జన్యానికి దిగాడని ఓ భాదిడుతు తెలిపాడు. ఏమని అడిగితే తాను పోలీసులకు పైకం చెల్లిస్తున్నానని విక్రయదాడు బెదిరించాడని భాదితుడు గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సత్యవేడులో హాన్స్, గుట్కా వంటి మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువుగా ఉందని, వాటిని నిరోధించడంలో పోలీసులు ఆశించిన మేరకు కార్యచరణ చేపట్టడం లేనది ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా ఇక్కడ యువత గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసలుగా మారి ఘర్షణలకు పాల్పడుతున్నారని చెవుతున్నారు. ఇకనైనా పోలీస్ ఉన్నతాధికారులు చొరవ చూపి సత్యవేడులో మాదకద్రవ్యాల విక్రయాలకు అడ్డుకట్ట వేసి, యువత పెడ దారినపడకుండా చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

ఘనంగా గంగమ్మ జాతర వేడుకలు

నింద్ర,జూలై 20 ప్రభాతవార్త :

మండలంలోని శ్రీరామాపురం గ్రామంలో గురువారం గంగమ్మ జాతర వేడుకలు ఘనంగా జరిగింది.గంగమ్మ జాతర పురష్కరించుకొని అదివారం గ్రామదేవతకు గ్రామస్తులు పొంగళ్ళు పెట్టి దీపాఅర్చన చేసినారు.మంగళవారం గంగమ్మ చాటింపు చేసి,బుదవారం గంగమ్మ దేవుడిన్ని ఊరెంగించినారు.గురువారం గ్రామంలో వివిధ వేషాదారణతో గ్రామస్తులనుఅలరించినారు.గ్రామంలో విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా అలరించినారు.

ఉపాధ్యాయుడు వెంకమరాజుకు సన్మానం

వడమాలపేట, జూలై 20 ప్రభాతవార్త:

మండలంలోని పత్తి పుత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలైన వెంకమరాజును గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. వెంకమరాజు పదోన్నతిపై ఆంగ్ల ఉపాధ్యాయులుగా గత ఏడాది పత్తి పుత్తూరుకు వచ్చారు. ఇటీవలజరిగిన కౌన్సిలింగ్‌లో విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలయ్యారు. వెంకమరాజును పత్తి పుత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ తరపున ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్య అధ్యక్షతన ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్థులు శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సామర్థ్యాలపెంపుదలకు వెంకమరాజు కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. పాఠశాలకు కొత్తగా బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్య, ఉపాధ్యాయులు శ్యామల, శ్రీనివాసులను పాఠశాల విద్యా కమిటీ సభ్యులు స్వాగతించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హాస్టళ్ల మరమ్మతుకు చర్యలు

పాలసముద్రం, జులై 20 ప్రభాతవార్త:

మండల పరిధిలో వెంగళరాజుకుప్పం, పాలసముద్రంల్లోని బిసీ సంక్షేమ బాలికలు, బాలుర వసతి గృహాల్లో మరమ్మత్తు పనులు చేపట్టి హాస్టళ్ళ స్థితిగతులను మెరుగుపడేలా చర్యలు తీసుకొంటామని ఎంపిపి శ్యామల శివప్రకాష్‌రాజులు పేర్కొన్నారు. ఎంపిపి శ్యామలా శివప్రకాష్ దృష్టికి గురువారం బిసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ పలు సమస్యలను తీసుకురావడంతో ఆమె స్పందిస్తూ మండలంలోని రెండు బిసీ సంక్షేమ హాస్టళ్ళను ఎంపిపి నిధులతో మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, విద్యార్థులకు మెను ప్రకారం హాస్టళ్ళలో బోజనం పెట్టాలని, పిల్లల ఆరోగ్య పరిస్థితిపై దృష్టి కేంద్రీకరించాలని, హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా వుంచాలని వార్డెన్ హేమలతను ఎంపిపి కోరారు.

చంద్రబాబును కలసిన కుప్పం దేశం నేతలు

కుప్పం, జూలై 20 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబునాయుడును కుప్పంకు చెందిన పలువురు తెదేపా నేతలు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ అధ్వర్యంలో కలిశారు. ఈసందర్భంగా యాదవ సాధికార సమితి కన్వీనర్ మణిగోపాల్ జన్మదినం సందర్భంగా చంద్రబాబు సమక్ష ంలో కేక్ కట్ చేశారు. అనంతరం కుప్పంలో రాజకీయ పరిస్థితులపై నేతలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబును కలసిన వారిలో నేతలు సుధీర్, మణిగోపాల్, జాకీర్, యశ్వంత్, వేలు, మంజు, నరేష్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన విఆర్ఎలకు పదోన్నతులు కల్పించాలి

- డివిజన్ అధ్యక్షుడు ఆనంద్
- కుప్పంలో విఆర్ఎల నిరసన దీక్ష

కుప్పంరూరల్, జూలై 20 ప్రభాతవార్త

అర్హులైన విఆర్ఎలను పదోన్నతులు కల్పించాలని కుప్పం డివిజన్ విఆర్ఎల సంఘం అధ్యక్షుడు ఆనంద్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల విఆర్ఎలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన విఆర్ఎలకు విఆర్వోలు, అటెండర్లు, వాచ్‌మెన్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. అలాగే నామినీ విఆర్ఎలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలన్నారు. ఈమేరకు ఆర్డీఓ శివయ్యకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వెంకటేష్, ధనలక్ష్మి, గౌతమి, అంబిక, పళని, చౌడప్ప, శివ, శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రతి ఇంటికెళ్లి ఓటర్ల పరిశీలన - ఆర్డీఓ శివయ్య

కుప్పంరూరల్, జూలై 20 ప్రభాతవార్త

బూత్ లెవెల్ అధికారులు శుక్రవారం నుంచి నెలరోజుల పాటు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలిస్తారని ఆర్డీఓ శివయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాల నేతలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు ఆయా గృహాల్లో ఉన్నారా లేదా అనే విషయాన్ని బిఎల్ఓలు గుర్తిస్తారన్నారు. అలాగే ఓటర్లు ఎవరైనా ఇళ్లు మారి ఉంటే డోర్ నెంబర్లు సైతం మార్చుకునే అవకాశ ం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఓటరు కార్డుల్లో ఉన్న పాత ఫోటోలను తొలగించి కొత్త ఫోటోలు మార్చుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. వయసు, బంధుత్వాలు సరిదిద్దుకోవచ్చని, అలాగే 18-19 ఏళ్లలోపు వయసు గల వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. అలాగే ఫోన్ నెంబర్లు, ఆధార్ నెంబర్లు సేకరించడం జరుగుతుందన్నారు. ఇందుకు రాజకీయ పక్షాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాల నేతలు గౌనివారి శ్రీనివాసులు, శివశంకర్, పళని, రామచంద్ర, నరేష్, వడివేలు, కాళప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అరగొండలో దోమల నివారణకు విస్తృతంగా పాగింగ్

తవణంపల్లె, జూలై 20 ప్రభాతవార్త:

మండలంలోని అరగొండ మేజర్ గ్రామ పంచాయతీ అరగొండలో గురువారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. మండలంలోని అరగొండ, బిస కాలనీ, సరకల్లు, నల్లిశెట్టిపల్లె, తవణంపల్లె గ్రామాలలో గత రెండు రోజుల క్రితం ఐదు డెంగ్యూ వ్యాధి కేసులు నమోదైన విషయం విధితమే. ఈనేపథ్యంలో అరగొండలో గ్రామ పంచాయతీ దోమల నివారణ చర్యలు చేపట్టింది. ఈమేరకు స్థానిక సర్పంచ్ టి.మల్లుదొరై ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్య సిబ్బంది దోమల నివారణకు పాగింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక వాహనం ద్వారా వీధుల్లో పాగింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా హేమంత్‌రెడ్డి

కాణిపాకం, జూలై 20 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి శ్రీదర్ తెలిపారు.ఈమేరకు జిల్లా అధ్యక్షునిగా హేమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ధరణీష్‌తో సహా ఏడు మందితో కూడిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కార్యవర్గంలో కార్యదర్శిగా కిషోర్(పలమనేరు), సంయుక్త కార్యదర్శిగా మునికుమార్(పులిచెర్ల), కోశాధికారిగా పవన్‌కళ్యాణ్ (కుప్పం)లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు హేమంత్‌రెడ్డి,ధరనీష్‌లు మాట్లాడుతూ గత పదేళ్ళుగా స ్థబ్దుగా వున్న ఫుట్‌బాల్ క్రీడను దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్ళడానికి కృషి చేస్తామని తెలిపారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో గ్రామాల్లో నాణ్యమైన వైద్యసేవలు

బంగారుపాళ్యం, జులై 20 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి పేర్కొన్నారు. గురువారం ముందరమడుగు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నిరంతర వైద్యసేవలు సకాలంలో అందించడానికి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇంటింటికి వెళ్ళి వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడాలజిస్ట్ వాణి, ఫ్యామిలీ డాక్టర్‌రమేష్,ఎంపిహెచ్ఇఓ రమేష్‌బాబు, ఎఎన్ఎం వాణి, ఎంఎల్‌హెచ్‌పి ఆశ తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో గడప గడపకు మన ప్రభుత్వం

బంగారుపాళ్యం, జులై 20 ప్రభాతవార్త:

మండలంలోని పాలేరు సచివాలయ పరిధిలో గురువారం పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పాలేరు, ఎగువ బందార్లపల్లి, బండపల్లి గ్రామాలకు ఎమ్మెల్యే వెళ్ళి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం మొగిలివారిపల్లి సచివాలయం నందు చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. చివరిగా లబ్దిదారులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపిపిఅమరావతమ్మ,జడ్పీటిసీ సోమశేఖర్, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ దత్తాత్రేయరెడ్డి, సర్పంచ్ మనోహరి, ఎంపిడిఓ మధుసూదన్‌రెడ్డి, తహసిల్దారు బెన్నురాజ్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

పేదల సంక్షేమమే సిఎం జగనన్న లక్ష్యం

వాకాడు, జులై 20, ప్రభాతవార్త

పేదల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తిరు మూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గూర్చి సుదీర్ఘంగా వివరించారు. గతంలో పనిచేసిన టిడిపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఉపయోగపడే పథకాలను చేపట్టిన దాఖలు లేవన్నారు. పేద రైతులకు ఉపయోగపడే ఉచిత విద్యుత్, రైతు భరోసా తదితర కార్యక్రమాలు గురించి వివరించారు. గత కాంగ్రెస్ హయాంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సంకల్పంతోనే నేడు స్వర్ణముఖి బ్యారేజీ నుండి తిరుమూరు చెరువుకు సాగునీరు సరఫరా అవుతుందనీ అన్నారు. రైతులకు ఎంతగానో ఉపయోగకరం, రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ తదితర సంక్షేమ కార్యక్రమాలను ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కొనసాగిస్తూ, పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. జడ్పిటిసి రౌతు రామకృష్ణ మాట్లాడుతూ పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ఓర్వలేక టిడిపి నాయకులు తమ పార్టీ ప్రభుత్వం పై బురద జల్లుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీకి ఓట్లు వేసి మరోసారి జనగనన్నను ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామకృష్ణ, ఎంపిటిసి కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు నల్లా రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి, లక్ష్మి, ఏఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, ఈవో పిఆర్డి ఉమామహేశ్వర రావు, పంచాయితీ కార్యదర్శి సుభాషిని, మాజీ సర్పంచ్ రాగయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 500 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లును దామోదర్ రెడ్డి మీగా అందజేసారు.

ప్రజానేత నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు అభినందనీయం

కోట, జూలై 20 ప్రభాతవార్త

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని వెంకటగిరిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని కోట మండల వైసీపీ సీనియర్ నాయకుడు, పుచ్చలపల్లి మాజీ జలసంఘం అధ్యక్షులు దువ్వూరు వెంకటరమణారెడ్డి అన్నారు. ఆయన గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి పాలన ప్రజారంజకంగా కొనసాగిందని చెప్పారు. ఎమ్మెల్యేగా, ఎంఎల్‌సిగా, రాజ్యసభ సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా నాలుగు చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించి దేశ చరిత్రలో ఎదిగారని చెప్పారు. వాకాడు నుంచి ఢిల్లీ వరకు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన మహానేత అని పేర్కొన్నారు. జనార్ధన్‌రెడ్డి కోట, వాకాడు, చిట్టమూరు రైతులకు స్వర్ణముఖి బ్యారేజి ఏర్పాటు చేసి రైతు బాంధవుడుగా నిలిచిపోయారని తెలిపారు. దొరువుకట్ట ప్రాంతంలో కోట్లాది రూపాయలతో చెక్‌డ్యాం మంజూరు చేయించారని గుర్తు చేశారు. 1978లో జనార్ధన్‌రెడ్డి రెవెన్యూశాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ, అటవీశాఖ, వ్యవసాయంతో పాటు మరెన్నో కీలక పదవులకు వన్నె తెచ్చిన మహానేత అని చెప్పారు. ఆయన విగ్రహాన్ని విద్యానగర్, వాకాడు ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఖాతాల్లో జమకాని అమ్మఒడి నగదు

కోట, జూలై 20 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి మూడు వారాలు దాటిని ఇంకా చాలామంది తల్లుల బ్యాంకు ఖాతాలలో అమ్మఒడి నగదు జమ కాలేదని కోట పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ షంషుద్దిన్ అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ కుటుంబంలో ఎంతమంది బడికి వెళితే అందరికీ అమ్మఒడి నగదు ఇస్తానని చెప్పి ఆడ బిడ్డలను జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారన్నారు. రూ.15 వేలు కాకుండా రూ.13 వేలుకు తగ్గించినప్పటికీ అవి కూడా ఖాతాలలో పడటం లేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు చొప్పున నగదు అందజేస్తామని తెలిపారు. 18 ఏళ్లు నిండి మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, దీపం పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం అందుబాటులోకి టిడిపి తీసుకొస్తుందని చెప్పారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోట, జులై 20 ప్రభాతవార్త

నాయుడుపేట మండలం నుంచి రేషన్ బియ్యం ఆటోలో కోట మండలంలోని హరిహర రైస్ మిల్లులోకి వస్తుండగా విజిలెన్స్ అధికారులు వెంబడించి పట్టుకున్నారు. గురువారం ఈ సంఘటన జరిగింది. నాయుడుపేట నుంచి ఆటోలో రేషన్ బియ్యం 78 బస్తాలు వస్తుండగా విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. ఆమేరకు విజిలెన్స్ అధికారులు నాయుడుపేట నుంచి ఆటోను వెంబడించారు. దీంతో ఈ ఆటో కోట క్రాస్ రోడ్డులోని హరిహర రైస్ మిల్లులోకి రావడంతో విజిలెన్స్ సిఐ వెంకటరవి, తన సిబ్బందితో పట్టుకున్నారు. ఆమేరకు కోట పోలీసులకు ఆటో నడుపుతున్న వ్యక్తిని అప్పచెప్పారు.

ఈ చేత్తో ఇచ్చి.. ఆచేతో లాగి..

సర్పంచ్‌ల ఆవేదన

కోట,జులై 20 ప్రభాతవార్త

ఇప్పటికే నిధుల్లేక నీరస్తున్న పంచాయతీలకు వచ్చిన నిధుల్లోనూ వివిధ ఛార్జీల పేరిట ప్రబుత్వం కోత విధిస్తుడటంతో పలక వర్గాలు ఆవేదన చెందున్నాయి. సమస్యలు పరిష్కరించలేక,గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తాజాగా ఆర్థిక సంఘం నిదులల్లో బకాయిల పేరిట కోత విధించనునడంతో సర్పంచులు తెల్లబోతున్నారు.కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధులను తాజా విడుదల చేసింది. ఆమేరకు నగదును గా నిధులను పంచాయతీల బ్యాంకు ఖాతాలకు వేస్తున్నారు. ఇందులో విద్యుత్తు బిల్లుల బకాయిలు ,ఎల్ఈడీ దీపాల నిర్వహణ పేరిట సగటున 30 శాతం మేర రాష్ట్ర ప్రభుత్వం కోత విధించింది. నిధులు వచ్చాయన్న ఆనందంకంటే ఇందులో కోత విధించడంపై సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిధులలేమితో ఇప్పటికే పల్లె పాలన పూర్తి గాడి తప్పింది. మండలంలో చెందోడు, గూడలి, నెల్లూరుపల్లి,కోత్తపాళెం, కోత్తపట్నం, కర్లపూడి, జరుగుమల్లి, ఊనుగుంటపాళెం, చిట్టేడు, కేశవరం,మద్దాలి, తదితర పంచాయతీల్లో సర్పంచులు తమ సొంత నిదులు పెట్టుబడిగా పెట్టి పనులు చేయిస్తున్నారు. నిధులు విడుదల అయితే తిరిగి తీసుకుందామని ఎదురు చూస్తున్నారు.కోట ఎంపీడీవో మారెళ్ల భవానిని ప్రభాతవార్త వివరణ అడగగా ఇంకా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని చెప్పకోచ్చారు.

కోట నుంచి సిఎం సభకు 22 బసులు

కోట, జులై 20 ప్రభాతవార్త

వెంకటగిరిలో శుక్రవారం జరగనున్న సీఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభకు కోట మండలం నుంచి 22 ఆర్టీసీ బసులల్లో వైకాపా కార్యకార్తలు, నాయకులు తరలి వెళ్లనున్నట్లు మండల వైకాపా కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గ వైకాపా మైనార్టీ సెల్ నాయకులు షెక్.మోబిన్ బాష తెలిపారు. వారు గురువారం కోటలో విలేకర్లతో మాట్లాడారు. నేత్తన నేస్తం అర్హులైన వారికి 5వ సారి వెంకటగిరి జగన్‌హెహన్ రెడ్డి బటన్ నోక్కి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను 98 శాతం అమలు పరిచిన ఘనత సిఎం జగన్‌మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు.ఈ క్రమంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహాని సిఎం ఆవిష్కరించడం తమకేంతో ఆనదంగా ఉందన్నారు. జనార్ధన్‌రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించి చరిత్ర సృష్టించారన్నారు. నాలుగు చట్టసభలకు ప్రాతినిధ్యం వహించి దేశ చరిత్రలో ఒకరిగా నిలిచిపోయారన్నారు. విద్యారంగానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. ఆయన పాలన ప్రజారంజకంగా కొనసాగిందని తెలిపారు.

లక్ష్మినరసింహ స్వామి భూములకు వేలం పాటలు

చిల్లకూరు, జులై 20, ప్రభాతవార్త

మండలంలోని కలవకొండ గ్రామంలో కొండపై వెలసి యున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ భూములు అయినటువంటి సర్వే నెం. 92-1 లో 5 ఎకరాల మెట్ట భూమికి ఐదు సంవత్సరాలు కాలపరిమితితో పాటను నిర్వహించగా మైర్కో కంపెనీ వారు ఒక సంవత్సరానికి 85 వేల రూపాయిలుతో పాడుకోవడం జరిగింది. అదే విధంగా సర్వే నెం. 47.69లో 5 ఎకరాలు 31 సెంట్లు మాగాని భూమికి ఒక సంవత్సర కాలపరిమితి 85 వేలకు ఎన్. సురేష్ పాడుకోవడం జరిగింది. అదే విధంగా ఆలయంలో ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేది జూలై 20వ తేది వరకు హుండీ లెక్కించగా ఒక లక్ష 39 వేల 115 రూపాయిలు వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ కె. నవీన్ కుమార్, చైర్మన్ కందల ఆనంద్ రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఒల్లిపేటయ్య తిరునాళ్ళలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

చిల్లకూరు, జులై 20, ప్రభాతవార్త

మండలంలోని ఒల్లిపేడు గ్రామంలో వెలసిన ఒల్లిపేటయ్య గ్రామ దేవుడు రెండు రోజులు తిరునాళ్ళలో భాగంగా రెండవ రోజు రాష్ట్ర ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రవీణ దంపతులు కుటుంబ సమేతంగా ఒల్లిపేటయ్యను దర్శించుకుని పొంగళ్ళు పెట్టి మొక్కులు చెల్లించుకున్నార

ప్రజా సమస్యలు పరిష్కరించడానికే జగనన్న సురక్ష

యంపిపి దీపా జలంధర్‌రాజు

నింద్ర,జూలై 20 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రం లోని పేద ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కరించడానికే జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టినట్లు యంపిపి దీపాజలంధర్‌రాజు తెలిపారు.గురువారం మండలంలోని మేళంబాకం గ్రామపంచాయితీలో గ్రామ సర్పంచ్ బాలక్రిష్ణమరాజు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019వసంవత్సరం వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ అధికారంలో వచ్చిన తరువాత వాలంటీరు వ్యవస్థ తీసుకొని వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేసేవారని,వాటిలో ఇంకా ప్రజలకు అందని సంక్షేమ పథకాలను జగనన్న సురక్ష కార్యక్రమంలో అందజేయడమే లక్ష్యంగా జరుగుతున్నదని తెలిపారు.ఈకార్యక్రమంలో యంపిడిఓ అరుణ,డిటి నాగరాజు,సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ బాబురెడ్డి,వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,వైకాపా మండల కన్వీనర్ వేణురాజు,కో ఆప్షన్ మెంబరు అనిల్,నాయకులు వెంకటరమణ రాజు,మురళీరాజు,గోవిందమ్మ,సత్యరాజ్,ఉదయ్,ఎపియం చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నింద్ర,జూలై 20 ప్రభాతవార్త : గ్రామాలలో పని చేస్తున్న విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల విఆర్ఎల సంఘ అధ్యక్షులు పాండు డిమాండ్ చేసారు.గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర విఆర్ఎల సంఘం పిలుపు మేరకు విఆర్ఎల సమస్య పరిష్కరించాలని మండల విఆర్ఎలు నిరసన తెలిపి డిటికి వినతిపత్రం అందజేసారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 20,21వతేదిలలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ప్రస్తుతం ఇస్తున్న విఆర్ఎల జీతం రు.26వేలు రుపాయిలకు పెంచాలని,నామినిగా పని చేస్తున్న విఆర్ఎలను పర్మినెంట్ చేయాని,సచివాలయాల్లో ఖాళీగా వున్న విఆర్ఎ పోస్టులను అర్హులైన వారిని భర్తీ చేయాలని అన్నారు.కార్యక్రమంలో సుబ్రమణ్యం,జగన్నాధం, సుందరం, లోకేష్,భాగ్యరాజ్,మణి,మునివేలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే జగనన్న సురక్ష - హరిప్రసాద్‌రెడ్డి

రేణిగుంట, జూలై 20 ప్రభాతవార్త: లబ్ధిదారులైన ప్రజల కోసమే ముఖ్యమంత్రి జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. రేణిగుంట సచివాలయంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యాన, సర్పంచ్ నాగేషం అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం ఘనంగా జరిగింది. సుమారు వెయ్యి మందికి వివిధ రకాలైన ధృవీకరణ పత్రాలను అధికారులు అందజేశారు. ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రజల సంక్షేమం కోసం ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులు వెళ్లి లబ్ధిదారులకు ఎలాంటి ఖర్చులు లేకుండా ధృవీకరణ పత్రాలు అందజేయడం కోసం ప్రవేశపెట్టిన గొప్ప పథకంగా జగనన్న సురక్ష అభివర్ణించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరిబాబు, ఈవోపీఆర్‌డీ రేణిగుంట కార్యదర్శి నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ సుజాత, గాజులమండ్యం సర్పంచ్ గంగారి రమేష్, వార్డు మెంబర్లు మహ్మద్ రసూల్(జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు) పాల్గొన్నారు.

చెన్నైకు అదనపు బస్సులు నడపండి:

శ్రీకాళహస్తి,జూలై 20 ప్రభాతవార్త శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపో చెన్నైకు అదనపు బస్సులను నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు. గతంలో ఉన్న సదుపాయాల్ని కూడా ప్రస్తుతం రద్దు చేయటంతో చెన్నై వెళ్ళాలనుకునే స్థానికుల ఇబ్బందులు వర్ణనాతీతంగా మారింది. తమిళనాడు ఆర్‌టిసి తిరుపతి నుంచి వయా శ్రీకాళహస్తి ఏసి బస్సులను ప్రతి గంటకు నడుపుతున్నారు.కానీ అందులో తిరుపతి నుంచే అనుమతిస్తున్నారు.దాంతో శ్రీకాళహస్తి నుంచి వెళ్ళాలనుకునే వారికి అవకాశం లభించటం లేదు. చెన్నైకు శ్రీకాళహస్తి ఆర్‌టిసితో పాటు తమిళనాడుకు చెందిన114 బస్సులను, తిరుపతి నుంచి 200 బస్సులను నడుపుతున్నారు. ముఖ్యంగా శని,ఆది,సోమవారాల్లో చెన్నైకు ట్రాఫిక్ అత్యధికంగా ఉండేది. గముఖ్యంగా సోమవారం శ్రీకాళహస్తి నుంచి చెన్నైకు వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పయనిస్తుంటారు. వారు వేకువ జామున బయలుదేరుతారు. గతంలో సోమవారం వేకువ జామున శ్రీకాళహస్తి ఆర్‌టిసి బస్సు సర్వీసును నడిపితే 114 ఓ బస్సును 4గంటలకు నడిపే వారు. కానీ ఏ కారణాల చేతనో శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపో వేకువ జాము 4గంటల సర్వీసును రద్దు చేసారు.ఇక 114 బస్సు ఆదివారం రాత్రే రద్దీ ఎక్కువైతే స్టార్ట్ అవుతారు.ఆ సమయంలో తిరుపతి వచ్చే 200 ఎసి బస్సు ఒక్కటే మార్గం.అయితే ఈ బస్సు ఎప్పుడూ తిరుపతిలోనే ఫుల్ అవుతుంది.దాంతో శ్రీకాళహస్తి ప్రయాణీకులకు ఏ మాత్రం అవకాశం లేదు.ఈ సమస్యను స్థానిక ఆర్‌టిసి మేనేజ్‌మెంట్ కూడా గుర్తించింది.కానీ ఎందుకో స్పందించటం లేదు.స్థానికులు, యాత్రికుల సౌకర్యార్థం సోమవారం వేకువ జామున శ్రీకాళహస్తి ఆర్‌టిసి సర్వీసును ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యను కొందరు ఆర్‌డిసి డిపోమేనేజర్ దృష్టికి కూడా తెచ్చినట్లు తెలిసింది.

శ్రీకాళహస్తీశ్వరాలయం ఆవరణలో డాక్టర్ కేర్ శిబిరం

శ్రీకాళహస్తి,జూలై 20 ప్రభాతవార్త

తిరుపతికి చెందిన డాక్టర్ కేర్ హోమియోపతి ఉచిత వైద్యశిబిరాన్ని గురువారం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ సిబ్బంది, భక్తుల కోసం డాక్టర్ కేర్ హోమియోపతి సారధ్యంలో ఏర్పాటు చేసారు.దేవస్థానం సిబ్బంది కోసం కేర్ హోమియోపతి ఆసుపత్రి చొరవ చూపటం అభినందనీయం అన్నారు.ఇక్కడ సేవలు అందించిన డాక్టర్స్,సిబ్బందికి ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనం వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.దేవస్థానం ఇఇ నూకరత్నం, ఎఇఓ లోకేష్‌రెడ్డి,సూపరింటెండెంట్ శ్రీహరి సుదర్శనం రెడ్డి, ఆర్ఎంపి డాక్టర్ రామమూర్తి వారి సహాచరులు వైద్యశిబిరానికి సహకరించారు. ఉచితంగా మందులు అందించారు.

తిరుపతి మహాసభలను జయప్రదం చేయండి

శ్రీకాళహస్తిరూరల్,జూలై 20 ప్రభాతవార్త

సెప్టెంబర్ 6న తిరుపతిలోజరిగే సిపిఐ మహాసభలను విజయవంతం చేయటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య గురువారం పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని ముళ్ళపూడి గిరిజన కాలనీలో సి.బత్తెమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జనమాల గురవయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో వైకాపా పాలనలో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు.ధరలు అదుపుతప్పాయన్నారు. నిరుపే దలకు పట్టాలు ఇవ్వక పోగా నిరుపేదల పట్టాలను అక్రమించుకుంటూ అరాచకం సృష్టిస్తున్నారని వివరిం చారు.ఈ కార్యక్రమాల్లో రుద్రపాకు శ్రీనివాసులు,ఈశ్వరమ్మ,సుబ్బమ్మ,రామలక్ష్మమ్మ, సుబ్బయ్య, కుమారి వెంకటమ్మ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోరుగు సేవల ఉద్యోగుల ఆందోళన: క్రమబద్ధీకరణకు డిమాండ్

శ్రీకాళహస్తి,జూలై 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఏళ్ళ తరబడి పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతున్న పోరుగు సేవకులను రెగ్యూలర్ చేయాలని గురువారం యూనియన్ సారధ్యంలో ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట జాన్ సారధ్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలో లేనపుడు జరిపిన పాదయాత్రలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు.నాడు పాదయాత్రలో తమ బాధలను విన్నవించుకోగా స్పందించి ఇంత అన్యాయమా? పట్టణాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా? తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు అండగా ఉంటానని క్రమబద్ధీకరిస్తామని భరోసా ఇచ్చారన్నారు.ఆయన మాటను నమ్మి తామంతా పని చేసామన్నారు.నాలుగేళ్లు దాటుతున్నా పోరుగు సేవకులను క్రమబద్ధీకరించకపోవటం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి తన పాదయాత్ర హామీని నిలబెట్టుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాపిత ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఆందోళన కార్యక్రమాల్లో జాన్, హరి,వెంకటేష్, మోహన్‌కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు. వినతి పత్రాన్ని అందజేసారు.

స్కూటర్‌ను ఢీకొన్న గుర్తుతెలియని కారు

శ్రీకాళహస్తిరూరల్,జూలై 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం ఊరందూరు సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు గాయపడ్డారని రూరల్ పోలీసు రైటన్ హరి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం మద్దిలేదుకు చెందిన వనజ(25),మోహనమ్మలు(55) తమ స్కూటర్‌పై శ్రీకాళహస్తికి వస్తున్నారు. శ్రీకాళహస్తి నుంచి పల్లం వైపు వెళుతున్న ఓ కారు అదుపు తప్పి స్కూటర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో మహిళలు గాయపడ్డారు.కారుకు సంబంధించి బాధితులు అందించిన సమాచారం మేరకు విచారిస్తున్నామని కేసు నమోదు చేసామని వివరించారు.

తెదేపా సీనియర్ నాయకుడు మృతి తీరనిలోటు

తొట్టంబేడు, జూలై 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీసినియిర్ నాయకుడు పుట్టామునిశేఖర్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయికీకి చెందిన పుట్టామునిశేఖర్‌రెడ్డి ఆకస్మికంగా మృతిచెందడంతో వారి కుటంబాలకు నివాళులు అర్పించారు.

నిరసన విరమించిన పంచాయతీ కార్మికులు

రేణిగుంట, జూలై 20 ప్రభాతవార్త:

గత కొద్ది రోజులుగా సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న పంచాయతీ పారిశుధ్య, వాటర్ వర్క్స్ కార్మికులు గురువారం ఎట్టకేలకు ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి సుబ్బరత్నమ్మ, సర్పంచ్ నాగేషం చొరవతో దీక్ష విరమించారు. ఏఐటీయూసీ పంచాయతీ కార్మిక నేతల చర్చలు ఫలించి బకాయి పడ్డ రెండు నెలల జీతం బ్యాంకులో అధికారులు డిపాజిట్ చేశారు. త్వరలో ఈఎస్ఐ, పీఎఫ్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు దీక్ష విరమించారు. జిల్లా ఏఐటీయూసీ నాయకులు రాధాకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి మోహన్‌రెడ్డి, మురళి, కార్మిక నాయకులు వాటర్ వర్క్స్ సుబ్బరాజు, రమణ, చలపతి, సందీప్, కోటి, చిన్న, మహిళా నాయకురాలు చంద్రకళ, గంగాదేవి, రావులమ్మ, వెంకటమ్మ, పారిశుధ్య కార్మికులు చర్చల్లో పాల్గొన్నారు.

అమ్మవారి కృపకు అందరూ పాత్రులే - పవిత్రరెడ్డి

రేణిగుంట, జూలై 20 ప్రభాతవార్త:

శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి కృపకు అందరూ పాత్రులేనని రేణిగుంట మండల వైసీపీ ఇన్‌చార్జి బియ్యపు పవిత్రరెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి గ్రామదేవత గంగమ్మతల్లి జాతరలో పవిత్రరెడ్డి గురువారం పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. జాతర నిర్వాహకులు ఆమెను ఆహ్వానించి అమ్మవారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఆమెతో పాటు ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైసీపీ సీనియర్‌నేత జువ్వల దయాకర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ శ్రావణి, స్థానిక నేతలు సుబ్రహ్మణ్యం, పార్థసారథి, శివకుమార్, బాబురావు, మహేష్, జయదేవ్, దీన దిలీప్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ప్రారంభమైన ఇంటింటికి బొజ్జల

రేణిగుంట, జూలై 20 ప్రభాతవార్త:

రేణిగుంట మండలం మామండూరు నుంచి గురువారం ఉదయం ఇంటింటికి బొజ్జల కార్యక్రమాన్ని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. మండల, పట్టణ టీడీపీ శ్రేణులు గడప గడపకు తిరిగి టీడీపీ గెలిస్తే చేయబోయే అభివృద్ధి పనులను వివరించారు. మధ్యలో సుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు కూడా గడప గడపకు తిరిగి గతంలో చంద్రబాబు చేసిన అభివృద్ధిని, రాబోయే రోజుల్లో చేయబోతున్న అభివృద్ధిని వివరించారు. గ్రామస్థులు వీరికి శ్రీ వినాయకస్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఆ తరువాత వీరితో పాటు తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్ కలసి గడప గడపకు తిరిగారు. బొజ్జల కుటుంబం పర్యటనలో పాల్గొనడంతో టీడీపీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. మామండూరు, కుక్కలు దొడ్డి గ్రామాల్లో కార్యక్రమం సాగింది. గడప గడపకు తిరిగిన వారిలో మహిళా నాయకురాలు చక్రాల ఉష, రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్ నేతలు పుష్పనాథం, నెల్లూరు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఆఫ్‌లైన్ లక్కీడిప్ సేవాటిక్కెట్లకు

ఆన్‌లైన్‌లో "పేలింక్ " చెల్లింపులు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:



సామాన్యభక్తులు కూడా ఏడుకొండల వేంకటేశ్వరుడ్ని మరింత దగ్గరగా దర్శించుకునే భాగ్యం కల్పిస్తూ తిరుమలలో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో సేవాటిక్కెట్ పొందిన భక్తులు ఇకపై ఆన్‌లైన్‌లో "పేలింక్"ఎస్ఎంఎస్ ద్వారా నగదు చెల్లించే సదుపాయాన్ని టిటిడి అందుబాటులోకి తెచ్చింది. ఇది వరకు ఉన్న విధానంలో అదృష్టం కొద్దీ సేవా టిక్కెట్ పొందిన భక్తులు సకాలంలో టిక్కెట్ తీసుకోకపోతే రద్దవుతున్న సందర్భాలు ఉన్నాయి. ఈ విషయంపై సామాన్యభక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోనికి తీసుకున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సామాన్యభక్తులు లక్కీడిప్‌లో సేవా టిక్కెట్లు పొందితే మరింత సులభతరంగా ఆన్‌లైన్‌లోనే "పేలింక్" ద్వారా నగదు చెల్లించే అవకాశం కల్పించారు.

సంక్షేమమే జగన్ మంత్రం

-అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు -ఎమ్మెల్యే ద్వారకనాధరెడ్డి

తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:

రాష్ట్రంలో అభివృద్ధిచేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా నిర్ణయించుకుని ముందుకు వెళుతున్నారని, సంక్షేమమే మళ్ళీ వైసిపిని గెలిపిస్తుందని తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారన్నారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన ద్వారకనాధరెడ్డి ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉమెన్ చాందికి నివాళులు

నగరి, జూలై 20 ప్రభాతవార్త:

కేరళ మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దివంగత ఉమెన్‌చాందికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఉమెన్‌చాంది చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఉన్నతికి ఆయన చేసిన సేవలు ఏఐసీసీ మెంబరు, మాజీవైర్మన్ భానుమూర్తి కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబరు నటరాజ మొదలియార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబు, పీసీసీ జనరల్ సెక్రటరీ గోవర్ధన్‌రెడ్డి, డీసీసీ సెక్రటరీలు ఢిల్లీ, దేశయ్య, మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ అల్లాపిచ్చి, చిరంజీవిరెడ్డి, కుమార్, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ రెడ్డి మరణం బాధాకరం - పులివర్తి సుధా రెడ్డి

చంద్రగిరి, జూలై 20 ప్రభాతవార్త :

టీడీపీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ తపసి సత్యనారాయణ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించారు.దీంతో చికిత్స పొందుతూ ఆయన గురువారం తుదిశ్వాస విడిచారు.సమాచారం అందుకున్న తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిగారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి స్విమ్స్ ఆసుపత్రికి చేరకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తపసి సత్యనారాయణ రెడ్డి మరణం అత్యంత బాధాకరమన్నారు. ఆయన అనునిత్యం ప్రజల్లో వుండేవారిని ... సమస్యల పై వెంటనే స్పందించేవారి చెప్పారు.తెలుగు దేశం పార్టీకి తీరని లోటన్నారు. అమెరికాపర్యటనలో ఉన్నపులివర్తి నాని చరవాణిలో కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సంతాం తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్

రాష్ట్ర కార్యధర్శిగా రాము

తిరుపతిరూరల్, జూలై20 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యధర్శిగా వాకటి రాము ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏ.పి.గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎంపిక చేసారు. తిరుపతిరూరల్ చెర్లోపల్లి గ్రామ పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వాకటి రాము రాష్ట్ర కార్యధర్శిగా ఎంపికపై పలువురు హర్షం వెల్లబుచ్చారు. పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం కృషి చేస్తానని రాము తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎం. నాగభూషణం, ఏ.యంగమ్మలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

విద్యార్థినుల, ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించండి

-పద్మావతి వర్శిటీ వి.సి.ని కొరిన వైకాపా విద్యార్థి సంఘం

తిరుపతిరూరల్, జూలై20 ప్రభాతవార్త:

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని విద్యార్థిను ల, ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టి, పరిష్కరించాలని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి కోరారు. వైకాపా విద్యార్థి సంఘం నాయకులు గురువారం పద్మావతి వర్శిటీ వి.సి. ప్రొఫెసర్ భారతిని కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలవతో సన్మానించారు. అనంతరం విద్యార్థుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వి.సి.కి వినతిపత్రం అందజేసారు. అనంతరం విద్యార్థి నాయకుడు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉద్యోగుల సంక్షేమానికి కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు, ఉద్యోగులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అందించేందుకు వి.సి. వారిధిలా పని చేయాలని కోరారు. వర్శిటీలో అన్ని సమస్యలు పరిష్కరించి, యూనివర్శిటికీ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావటానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా విద్యార్థి సంఘం నాయకులు మణి, అశోక్‌రెడ్డి, ప్రదీప్,ప్రశాంత్,ప్రసన్నరెడ్డి, భార్గవ్, భాష, ఉమామహేశ్వరరెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు పంపిణీ

తొట్టంబేడు, జూలై 20 ప్రభాతవార్త మండల విద్యాశాఖ కార్యాలయానికి రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు బుధవారం చేరుకున్నాయి. ఇప్పటికే మొదటి సెమిస్టర్‌పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు పంపిణీచేయగా, గురువారం రెండోసెమిస్టర్ పుస్తకాలు మండల కేంద్రానికి చేరుకున్నాయి. వీటిలో తొట్టంబేడు మండలానికి 10,600 పాఠ్యపుస్తకాలు చేరాయని ఎంఈవో సిహెచ్ఎం భారతీ తెలిపారు.సంబందిత పాఠశాలలకు నేటి నుంచి పంపిణీచేయనున్నట్లు తెలిపారు. కాగా శ్రీకాళహస్తి ఎంఈవో కార్యాలయానికి 27,607వేల పాఠ్యపుస్తకాలు చేరినట్లు విద్యాశాఖాధికారిణి ఆర్.భువనేశ్వరి తెలిపారు. వీటిని సంబందిత పాఠశాలలకు పంపిణీచేయనున్నా మన్నారు. పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశామన్నారు. అంతేకాకుండా జగనన్న కిట్లు, విద్యార్థులకు సమవస్త్రాలు అన్ని పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందించామన్నారు.

తిరుపతి డివిజన్

ఉచిత మెగా ఇంపాక్ట్ - కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

తిరుచానూరు, జులై 20, ప్రభాతవార్త

ఉచిత మెగా ఇంపాక్ట్ కరపత్రాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి గురువారం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ పౌండేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్స్ డాక్టర్ శ్రీధర్ విట్టలం, ఎస్. రత్నశేఖర్, తహనున్నీసా బేగం, నడ్డి నారాయణ, మునిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువైనది, శక్తివంతమైనది విద్య, విద్యతో పాటు విద్యార్థి వికాసం కూడా జరగాలి. జీవనోపాధిని కూడా కల్పించేదై ఉండాలి. విద్యార్థులకు, ఉద్యోగార్థులకు, యువతకు అవసరమైన నైపుణ్యాలను గంపా నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఇంపాక్ట్ పౌండేషన్ గత 26 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలోని వారి నైపుణ్యాభివృద్ధి కోసం, వారిలో స్ఫూర్తినింపి ఆత్మవిశ్వాసంతో నిండిన బాధ్యతగల, సమర్థులైన పౌరులుగా తీర్చిదిద్దడం కోసం మెగా ఇంపాక్ట్ కార్యక్రమం ఆగష్టు 9, 10 రెండు రోజుల పాటు స్థానిక మహతి ఆడిటోరియం నందు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో సుమారుగా రాష్ట్రంలోనే కాక దేశంలో ప్రసిద్ధి వక్తలు, నైపుణ్య శిక్షకులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు దాదాపు 30 మంది పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. వివరాలకు 7416666489 నందు సంప్రదించగలరన్నారు.

తిరుపతి జిల్లాలో ఆరోగ్య మిత్ర ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

తిరుపతి కలెక్టరేట్, జులై 20, ప్రభాతవార్త

తిరుపతి జిల్లాలో ఖాళీగా వున్న 15 ఆరోగ్య మిత్ర ఉద్యోగులకు అవుట్ సోర్సింగ్ విధానంలో ఈ నెల 24 లోపు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఉమ్మడి జిల్లాల సమన్వయ అధికారి డా. రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్సీ నర్సింగ్, బి ఫార్మసి, బిఎస్సి లాబ్ టెక్నిషియన్, ఫార్మా డి విద్యార్హత గల వారు జిల్లాలోని డా. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులందు ఆరోగ్యమిత్ర

ఆదాయం దిశగా అడుగేద్దాం

అటవీసంపదను పరిరక్షించుకుందాం

రాష్ట్ర అటవీఅభివృద్ధి డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు

తిరుపతి,జులై 20ప్రభాతవార్త:
అటవీశాఖ ద్వారా ఆదాయం తీసుకువచ్చే దిశగా ప్రణాళికలతో ముందుకు కదులుదామని, తమ శాఖద్వారా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువద్దామని అటవీ అభివృద్ధి శాఖ రాష్ట్ర డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో ఎర్రచందనం వృక్షాల పరిరక్షణ, కోస్తాంధ్ర,విశాఖపట్నం జిల్లాల్లో విస్తారంగా ఉన్న కాఫీపంటలు, టేకు,అటవీసంపదను అటవీఅధికారులు, సిబ్బంది సమన్వయంగా కాపాడుకోవాలన్నారు. చింతపల్లి డివిజన్‌లోని అటవీశాఖ కార్యాలయాన్ని, అటవీశాఖ పరిధిలో పలురకాల పంటలు అభివృద్ధి, ప్రభుత్వానికి ఆదాయం, ప్రజలకు ఉపాధి కల్పించే అంశాలపై క్షేత్రస్థాయిలో రెండురోజులు నైనారు అటవీ అధికారులతో కలసి పర్యటించారు. స్వయంగా అడవుల్లో తిరిగి పనితీరును సమీక్షించారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులతో పలకరించి ,వారి ఉపాధిపై ఆరా తీశారు. రాష్ట్రఅటవీఅభివృద్ధిశాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు అభివృద్ధిపై, అటవీశాఖలో అధికారులు, సిబ్బంది సమస్యలపై దృష్టిపెట్టారు. ఈ సమస్యలను బోర్డు దృష్టికి తీసుకెళ్లి తనవంతుగా పరిష్కారానికి చూస్తానని హామీ ఇచ్చారు. డైరెక్టర్ హోదాలో అధికారులతో కలసి క్షేత్రస్థాయి పర్యటనకు రావడంతో అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

మిషన్ రాయలసీమపై అవగాహన

తిరుపతి,జులై 20ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిన మిషన్ రాయలసీమ నినాదాన్ని సమాజంలోని అన్నివర్గాల ప్రజలతో కలసి అవగాహన కల్పించేలా ఆ పార్టీ నాయకులు, తెలుగు యువత కరపత్రాలను పంపిణీ చేశారు. గురువారం నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో విద్యార్థులు, వ్యాపారులను కలపి మిషన్ రాయలసీమ అవసరాన్ని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆర్‌పి శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసయాదవ్, నగర అధ్యక్షుడు కరణం సందీప్, ,ప్రదాన కార్యదర్శి రఫీ, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, సంతోష్, గోపీకృష్ణ, నాగేంద్ర, శ్రీను పలువురు తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

క్వారీల పేరుతో ప్రార్థనా మందిరాన్ని తొలగించకండి

నగరిలో కొండగుట్టపై నిరసన తెలుపుతున్న క్రైస్తవ సోదరులు

నగరి, జూలై 20 ప్రభాతవార్త:
క్వారీల పేరుతో ప్రార్థనా మందిరాన్ని తొలగించకండని క్రైస్తవ సోదరులు రోడ్డెక్కారు. నాగరాజకుప్పం మార్గంలో రోడ్డును ఆనుకుని ఉన్న కొండగుట్టను కొందరు క్వారీ లీజు పేరుతో తవ్వడానికి చూడడంతో ఆ కొండ గుట్టపై తరతరాలుగా ప్రార్థనలు నిర్వహించే క్రైస్తవ సోదరులు గురువారం నాగరాజకుప్పం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు .అనాధిగా ప్రార్థనలు జరుపుతూ వస్తున్న గుట్టను తొలగించరాదని నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో ఆ ప్రాంతానికి చేరుకున్న తహసీల్దార్, మైన్స్ అధికారులు నిరసన కారులతో చర్చించారు. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో నిరసన కారులు వెను తిరిగారు.

మధుసూదన్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

రేణిగుంట, జూలై 20 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి తండ్లం గ్రామంలో సర్పంచ్ పాడి సోమలత ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గురువారం అపూర్వ స్వాగతం లభించింది. పంచాయతీ ప్రారంభంలో పంచాయతీకి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో మధుసూదన్‌రెడ్డిని ఆహ్వానించారు. తండ్లం గ్రామంలోకి ప్రవేశించగానే మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. గడప గడపకు తిరిగి ప్రభుత్వ పథకాలను గ్రామస్థులకు వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని అధికారులతో చర్చించి అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా గెలిచేది వైసీపీ అన్నారు. జగన్మోహన్‌రెడ్డిని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న జగనన్నే కాబోయే ముఖ్యమంత్రి అన్నారు. గడప గడపకు తిరిగిన వారిలో తహసీల్దార్ ఉదయ్ సంతోష్, ఎంపీడీవో హరిబాబు, రూరల్ సీఐ సుబ్బరాయుడు, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జువ్వల దయాకర్‌రెడ్డి, డా. గంగారి రమేష్, ఎస్సీ మహిళా నాయకురాలు అరుణదేవి, స్థానిక వైసీపీ నేతలు, యువకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీతో సిఎంకు స్వాగతం పలుకుదాం

శ్రీకాళహస్తి శ్రేణులకు ఎంఎల్‌ఏ పిలుపు

శ్రీకాళహస్తి,జూలై 20 ప్రభాతవార్త
తమ పొరుగు నియోజకవర్గమైన వెంకటగిరికి శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, వైకాపా నాయకుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి 'నేతన్న నేస్తంకు నిధుల విడుదల చేయటానికి' వస్తున్న సందర్భంగా భారీ స్వాగతం పలకటానికి పార్టీ శ్రేణులు కదలి రావాలని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి గురువారం పిలుపు నిచ్చారు.శ్రీకాళహస్తి, తొట్టంబేడు, శ్రీకాళహస్తి అర్బన్‌లోని పార్టీ శ్రేణులతో 'బైక్ ర్యాలి' ఏర్పాటు చేసామన్నారు.ఈ ర్యాలికి కార్యకర్తలు భారీ ఎత్తున కదలి రావాలని పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం7.30గటలకు బైక్ ర్యాలికి వెళ్ళు వారు పానగల్‌లోని మార్కెట్ కమిటి ఆవరణలోకి చేరుకోవాలని పిలుపు నిచ్చారు.మార్కెట్ యార్డు నుంచి ప్రారంభించి ముచ్చివోలు మీదుగాపల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దకు చేరుకొని అక్కడ నుంచి అక్కడ నుంచి ర్యాలి వెంకటగిరికి చేరుకుంటుందని వివరించారు.
ఫోటో –మధు జెపిజె

రణధీరపురం పంచాయతీ అభివృద్ధికి రూ.7.33 కోట్లు

'మీ ఆత్మీయత...అనురాగం....మరువలేనివి

-ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ

తిరుపతిరూరల్, జూలై19 ప్రభాతవార్త:

మంగళం పరిధిలోని ప్రజలు చూపిస్తున్న ఆత్మీయత అనురాగం మరువలేని అని చెవిరెడ్డి లక్ష్మీ అన్నారు. గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం గురువారం రణధీరపురంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ మాట్లాడుతూ రణధీరపురం అభివృద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రూ.7.33కోట్ల రుపాయాలతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ప్రతి గడపలో జగనన్న చేస్తున్న మంచి పనులు గురించి వివరిస్తూ ముందుకు సాగారు. అర్హత కలిగినవారందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. రణధీరపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఇప్పటివరకు గుర్తించిన అభివృద్ధి పనులను 80శాతం మేరా పూర్తి చేసినట్లు తెలిపారు.

జగనన్న పేదలకు సురక్ష

జగనన్న సురక్షతో ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, జులై 20, ప్రభాతవార్త
జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో గురువారం ఉదయం 16, 36, 2 డివిజన్ పరిధిలోని సరోజినీ దేవి రోడ్డు, ఆర్‌సి రోడ్డు, రేణిగుంట రోడ్డులో జరిగిన జగనన్న సురక్ష పేదలకు రక్షగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లక్ష్యంగా ఇంటింటికి ప్రభుత్వ సేవలు అందించి వారికి సంతృప్తి స్థాయిలో పరిష్కారం లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలకు పక్కాగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష క్యాంపులను తీసుకువచ్చింది. ప్రజలందరికీ వంద శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందించడమే లక్ష్యంగా ప్రారంభించింది. అర్హులైన ఏ ఒక్కరు ప్రభుత్వ సంక్షేమం, సేవలు అందలేదని పరిస్థితి ఉండరాదనే లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్షలు అమలు చేస్తున్నారని తెలియజేసారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఒక రూపాయి కూడా తీసుకోకుండా మీకు సంబంధించిన సర్టిఫికెట్లు, జననం, మరణం, క్యాస్ట్ సర్టిఫికెట్, ఫ్యామిలీ సర్టిఫికెట్లు, కులము, ఆదాయము ఇలా 11 రకాల సర్టిఫికెట్లు అవసరం ఉన్నవారికి ఉచితంగా అందించిన అందుకే ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఏదైనా కారణం

జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి

చేత అర్హత కలిగిన వ్యక్తి పథకం నుండి తప్పించినట్లయితే, అటువంటి సమస్యలను ఈ క్యాంపులో పరిష్కరించబడతాయని, ప్రజలను సంతృప్తి పరిచే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సహాయపడుతాయని తెలియజేసారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.11 రకాల సర్టిఫికెట్స్ అందజేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ సేవలు ఉచితంగా అందించడంలో ప్రభుత్వం సేవ చేస్తుందని తెలియజేసారు. అనంతరం లబ్ధిదారులకి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, మోహన్, ఉమా అజయ్, కోఆప్షన్ సభ్యులు ఖాధర్ భాషా, తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరితో నేదురుమల్లి కుటుంబానికి విడదీయరాని బంధం ఉంది

- వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

జనార్ధన్‌రెడ్డి విగ్రహ ఏర్పాటును పరిశీలిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి, నాయకులు

వెంకటగిరి, జులై 20, ప్రభాతవార్త:
నియోజకవర్గానికి నేదురుమల్లి కుటుంబంతో విడదీయరాని బంధం ఉందని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. వెంకటగిరిలో ఎక్కడ చూసినా మా తల్లిదండ్రులు చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తాయని తెలిపారు. వెంకటగిరి అంటే నేదురుమల్లి అని, నేదురుమల్లి అంటేనే వెంకటగిరి అని అందరూ చెప్పుకుంటారని తెలిపారు. నేదురుమల్లి కుటుంబాన్ని ప్రజలు ఎంతగానో ఆదరించినట్లు తెలిపారు. నేదురుమల్లి కుమారుడిగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. వెంకటగిరి ప్రజలను తమ సొంత కుటుంబసభ్యుల వలే చూసుకుంటామని తెలిపారు. నేదురుమల్లి విగ్రహం ఏర్పాటు చేస్తుంటే కొందరు ప్రతిపక్షాల వారు విమర్శించడం సరి కాదన్నారు. విగ్రహావిష్కరణకు నియోజకవర్గ ప్రజలందరూ తరలిరావాలని కోరారు. ఆయన వెంట పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, వైసీపీ నాయకులు కోటేశ్వరరావు, హరికృష్ణ తదితరులు ఉన్నారు.
నేడు సిఎం చేతుల మీదుగా నేదురుమల్లి విగ్రహా ఆవిష్కరణ

నేదురుమల్లి వర్గంలో ఆనందం..

కోట,జులై 20 ప్రభాతవార్త
దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని శుక్రవారం వెంకటగిరిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరణ కార్యక్రమం జరగనునడంతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోను,ఇటు తిరుపతి జిల్లాల్లోను నేదురుమల్లి వర్గంలోను ఆనందం వెల్లివిరుస్తోంది.1978 లో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభమై అంచెంచలగా రాజకీయ చదరంగంలో ఏన్నో ఎత్తు పల్లాలు చూశారు. శాసన సభ్యులగా, ఎమ్మెల్సీగా, రాజ్య సభ సభ్యులగా, పార్లమెంట్ సభ్యులగా పని చేసి చరిత్ర సృష్టించారు. చివరి కోరిక అయిన ఆంధ్రప్రధేశ్ మఖ్యమంత్రిగా పని చేశారు. నాలుగు దశాబ్దాల పాటు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. తనను నమ్ముకొన్న వారిని అందలం ఎక్కించారు.తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. వాకాడు నుంచి ఢీల్లి వరకు రాజకీయల్లో ఒక వెలుగు వెలిగారు. నమ్మిన సిద్దాంతాల కొరకు పని చేశారు. ఆయన తనయుడు, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైకాపాను మరింతో బలోపేతం చేస్తు వెంకటగిరి నియోజకవర్గంలో ముందుకు పొతున్నారు. నేడు జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా జనార్దన్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనుడంతో నేదురుమల్లి వర్గంలో ఆనందం కొట్టుకొస్తుంది.

అమర రాజాను ప్రశంసించిన

బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్

అమర రాజాలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి

రేణిగుంట, జూలై 20 ప్రభాతవార్త:
రేణిగుంట మండలం కరకంబాడి అమర రాజా ఫ్యాక్టరీని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గరెత్ విన్ ఓవెన్ బృందం బుధవారం సందర్శించారు. బ్రిటిష్ హై కమిషనర్ గరెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ అమర రాజా వివిధ రంగాల్లో విలువలతో కూడిన వ్యాపారాన్ని, మంచి పురోగతిని సాధిస్తుందన్నారు. కర్మాగారం పరిసర ప్రాంతాలు, కర్మాగారం లోపల అంతర్జాతీయ పరిమాణాలను పాటించడం హర్షనియమన్నారు. సందర్శన ముఖ్య ఉద్దేశం అమర రాజా సంస్థతో కలసి ఎనర్జీ రంగంలో కలసి పని చేయడానికి వ్యాపార అవకాశాలు పరిశీలిస్తున్నామన్నారు. మొబిలిటీ, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అధ్యయనం చేస్తున్నామన్నారు. ఇప్పటికే అమర రాజా సంస్థ ఈ రంగంలో పురోగతిని సాధించిందని తాము సంతృప్తికరంగా ఈ రంగంలో అమర రాజాతో కలసి పని చేయడానికి సుమఖత వ్యక్తం చేయడానికి పరిశీలన చేస్తున్నామన్నారు. అమర రాజా బ్యాటరీస్ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ నరసింహులు నాయుడు మాట్లాడుతూ బ్రిటిష్‌పై కమిషనర్ అమర రాజా సంస్థని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సందర్శన వలన సంస్థ పరిమాణాలను ప్రాముఖ్యత ప్రపంచ వ్యాప్తంగా తెలియటానికి దోహదం అవుతుందన్నారు. బ్రిటిష్ హై కమిషనర్ సంస్థ పాటిస్తున్న అంతర్జాతీయ పరిమాణాలను ప్రశంసించడం ఉద్యోగుల పనితీరు, నిబద్ధతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బ్రిటిష్ హై కమిషనర్ గరెత్ విన్ ఓవెన్ వరుణ్ మాలి, బ్రిటిష్ డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్, నళిని రఘురామన్, బ్రిటిషన రాజకీయ ఆర్థిక సలహాదారు, అమర రాజా బాటిల్స్ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ నరసింహులు నాయుడు, లిథియం బ్యాటరీ ప్లాంట్ ఆపరేషన్స్ అండ్ ప్రొజెక్టు హెడ్ నిరంజన్, అమర రాజా బాటిల్స్ క్వాలిటీ హెడ్ సి.మురళి, అమర రాజా సర్వీస్ విభాగం హెడ్ ఎస్ఎల్ఆర్ నాయుడు, లిథియం బ్యాటరీ ప్లాంట్ ఇంజనీరింగ్ అండ్ డిజైన్ ఏవీపీ దైవ ప్రకాష్, అమర రాజా బ్యాటరీస్ ఆటోమెటివ్ విభాగం హెడ్ శ్రీనివాసరావు, అమర రాజా హెచ్ఎస్సీ విభాగం హెడ్ డాక్టర్ సురేష్, బ్యాటరీస్ టెక్నాలజీ హెడ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మూడుపదుల స్నేహానికి సత్కారం

తిరుపతి,జులై 20ప్రభాతవార్త:
బాల్యస్నేహితులతో కలసి మెలగిన మధుర క్షణాలు.... పాఠశాలలో విద్యార్జన వంటి జ్ఞాపకాలతో మూడుపదుల సంవత్సరాల స్నేహానికి రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి సత్కారంతో ఆనందిం చారు. తనతో వ్యక్తిగత అనుబంధం ఉన్న కవి, కథారచయిత పేరూరు బాలసుబ్రమణ్యం సాహితీ రంగంలో తనకంటే ప్రత్యేకత చాటుకున్నారు. ఎందరో పాఠకుల అభిమానాన్ని చూరగొన్నారు. 31ఏళ్ళ స్నేహాన్ని గుర్తుచేస్తూ గురువారం ఉదయం రంగస్థలి కార్యాలయంలో బాలసుబ్రమణ్యంను గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, పొన్నాలజేజిరెడ్డి, బండి నాదమునిరెడ్డి, కొట్టేసుబ్రమణ్యంరెడ్డి కలసి దుశ్శాలువతో సత్కరించారు.

అనధికారిక కోత బిల్లుల మోత

పుణ్యక్షేత్రంలో జనం సతమతం



శ్రీకాళహస్తి,జూలై 20 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం.పవిత్రకు నిలయం. ఇక్కడ పని చేసే అధికారులు కూడా గతంలో అలాగే జవాబుదారితనంతో ప్రజల సదుపాయాలకే పెద్దపీట వేసేవారు.ముఖ్యంగా శ్రీకాళహస్తీశ్వరాలయం, వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునే వారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్యుత్ కోత అంటే ఎరుగని శ్రీకాళహస్తి ప్రజలు ప్రస్తుతం ప్రతి రోజూ అనధికారిక కోతలతో బిల్లుల మోతతో పుణ్యక్షేత్రం వాసులు సతమతమౌతున్నారు.

అనధికారిక కోతలు:

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో విద్యుత్ అనధికారిక కోతలతో సతమతమౌతున్నారు.అయితే సమాధానం చెప్పెదిక్కులేదు.ఇక పుణ్యక్షేత్రానికి రోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారు. వారు నాలుగుమాడావీధుల్లోని అతిధి గృహాల్లో బస చేస్తుంటారు. ఈ ప్రాంతాల్లోనే హోటళ్ళు వెలసి ఉన్నాయి. గత మూడు నెలలుగా అండర్ గ్రౌండ్ విద్యుత్ పనుల పేరుతో విద్యుత్ శాఖ ఇష్టమొచ్చినట్లు కోతలు విధిస్తున్నారు. శనివారం నిర్వహణకు సంబంధించి ఉదయం 9 నుంచి 2గంటల వరకు సరఫరాకు అంతరాయం కల్గిస్తారు.అయితే శనివారం ఇక్కడి ఆలయానికి భక్తులు తండోపతండా లుగా వస్తారు. దాంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ శనివారం ఉదయం 7 గంటల నుంచే విద్యుత్ సరఫరాను నిలిపివేసారు.ఇక గురు వారం ఉదయం 7.30నుంచి 9.30గంటల వరకు విద్యుత్ సరఫరాను అపివేసారు.దాంతో జనం తిప్పలు వర్ణనాతీతంగా మారింది. అయితే విద్యుత్ శాఖ అధికారులు మాత్రం కేబుల్ పనులకు సంబంధించి కరెంటు తీయాల్సి వస్తుందని సమర్థించుకకుంటున్నారు.